

# మనం

## హైదరాబాద్

రంగారెడ్డి | మేడ్చల్

బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 పేజీలు: 10


## స్మశాన వాటికను తరలించొద్దు



మంత్రి శ్రీధర్ బాబుకు హన్మంత్ రెడ్డి వినతి

50 ఏళ్ల నాటి స్మశాన వాటికపై ఆందోళన

న్యాయం చేస్తామని మంత్రి హామీ

2

# స్వతంత్ర అభ్యర్థుల హవా

*మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థుల హవా క్లియర్ గా కనిపించనుంది. వారి ప్రభావంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల తలరాతలు మారే అవకాశం సైతం ఉంది. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను సైతం కేటాయించారు. స్వతంత్ర అభ్యర్థులు 45 మంది నామినేషన్లు వేయగా, ఇందులో 23 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇంకా 22 మంది ప్రధాన పార్టీల అభ్యర్థులతో పోటికి సిద్ధమవుతున్నారు.*



మేడ్చల్, ఫిబ్రవరి 3 ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల లో స్వతంత్ర అభ్యర్థులు తమ ప్రభావం చూపడానికి సిద్ధమవుతున్నారు. వీరి ప్రభావం ఎన్నికల్లో కచ్చితంగా ఉంటుందని స్థానికులు

భావిస్తున్నారు. వీరి ప్రభావం వల్ల ప్రధాన పార్టీ అభ్యర్థుల తలరాతలు సైతం మారే ప్రమాదం ఉందని ఎన్నికల విశ్లేషకులు పేర్కొంటున్నారు. స్వతంత్ర అభ్యర్థులే కదా అని వారిని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రధాన పార్టీ ల అభ్యర్థులకు ఇబ్బందులు తప్పవని ఎన్నికల విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో 45 మంది స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేయగా ఇందులో నుండి 23 మంది తమ

-మిగతా 2లో



2

## విద్యారంగానికి సర్కారు పెద్దపీట

నిధుల కేటాయింపులో లోటు లేదు

కూకట్పల్లి కాలేజీ సమస్యలు పరిష్కరిస్తాం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ హామీ

## ఇతర పార్టీల వారు ఇచ్చే డబ్బు తీసుకోండి..



ఆర్ఎస్‌కు ఓటు వేయండి

ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 3 ( మనం జిల్లా ప్రతినిధి ): ఇతర పార్టీల వారిచే డబ్బు తీసుకొని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు వివిధ పార్టీల నేతలు డబ్బులు పంచుతారని, ఆ డబ్బుల ను తీసుకొని బిఆర్ఎస్ మాత్రమే ఓటు వేయాలని సూచించారు. గతంలో తెలవక కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశారని, ఇప్పుడు ఆ తప్పు చేయకుండా బిఆర్ఎస్ కు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలన్ని సస్యశ్యామలంగా ఉండేవని, ఇంటింటికి మంచినీరు, నిరంతరం కరెంటు సరఫరా, చెరువులన్నీ జలకల సంతరించుకొని ఉండేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల లో అభివృద్ధి అంత ఉంటూ పడ్డదని విమర్శించారు. గ్రామాలలో మంచినీటి కటకట ఉందని, కరెంటు సక్రమంగా రావడంలేదని, రోడ్లన్నీ

-మిగతా 2లో

## పోలింగ్ నిర్వహణలో మైకో అబ్జర్వర్ల పాత్ర కీలకం

ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి వెల్లడి



మేడ్చల్, ఫిబ్రవరి 3 ( మనం జిల్లా ప్రతినిధి ): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడు చింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని, ఆదిశగా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్

-మిగతా 2లో

# ఇతర పార్టీల వారు ఇచ్చే డబ్బు తీసుకోండి..

మొదటి పేజీ తరువాయి

అస్తవ్యస్తంగా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు. మరో రెండేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని,కుంటు పడ్డ గ్రామాలన్నీ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాలను గెలుచుకొని ఎల్లంపేటపై గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్వతంత్ర అభ్యర్థుల హవా

మొదటి పేజీ తరువాయి

నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇంకా 22 మంది స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

### స్వతంత్ర అభ్యర్థులకు సింబల్స్ కేటాయింపు

స్వతంత్ర అభ్యర్థులకు సింబల్స్ ను కేటాయించారు. ఎయిర్ కండిషన్, బ్యాట్, సితార్, రింగు, కప్పు సాసర్, బ్యాట్, కత్తెర,స్టూల్, ఫుట్ బాల్ గుర్తులను కేటాయించారు.

### కొన్ని వార్డులో ముగ్గురు చొప్పున స్వతంత్ర అభ్యర్థులు

ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో కొన్ని వార్డులలో ముగ్గురు చొప్పున స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు 7వ వార్డులో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 1 వార్డు తో పాటు 3వ వార్డు, 4వ వార్డు, 6వ వార్డు 7వ వార్డు 8వ వార్డు 10వ వార్డు, 15వ వార్డు 17వ వార్డు 19వ వార్డు 20వ వార్డు, 22వ వార్డు 23వ, 24 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు .



వీరి ప్రభావం ప్రధాన పార్టీ అభ్యర్థులపై ఖచ్చితంగా ఉంటుందనేది ఎన్నికల విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### బుజ్జగింపుల పర్వం

స్వతంత్ర అభ్యర్థుల బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఎన్నికల నుండి తప్పుకోవాలంటే ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులను వేడుకుంటున్నారు. స్వతంత్ర అభ్యర్థులను బుజ్జగించేందుకు ఆయా పార్టీల చెందిన అగ్రనేతలు రంగంలోకి దిగినట్లు సమాచారం. స్వతంత్ర అభ్యర్థులను నయానోభయానో ఒప్పించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇందులో ప్రధాన పార్టీల నుండి టిక్కెట్ ఆశించి భంగపడ్డ వారు సైతం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్నట్లు సమాచారం.

# స్మశాన వాటికను తరలించొద్దు

### మంత్రి శ్రీధర్ బాబుకు హన్మంత్ రెడ్డి వినతి
### 50 ఏళ్ల నాటి స్మశాన వాటికపై ఆందోళన
### న్యాయం చేస్తామని మంత్రి హామీ

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: బాచుపల్లి ప్రాంతంలో గత 50 ఏళ్లుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలన్న ప్రతిపాదన సరికాదని, దీనివల్ల స్థానికంగా ఉండే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రజల మనోభావాలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికను యథావిధిగా కొనసాగేలా చూడాలని కోరారు.ఇటీవల వెలసిన కొత్త కాలనీల వాసులు స్మశాన వాటికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, అయితే దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ స్థలాన్ని గతంలో ఎంపీపీ, మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా అభివృద్ధి చేశారని హన్మంత్ రెడ్డి మంత్రికి వివరించారు. కొత్త వారి అభ్యంతరాల సాకుతో స్మశానాన్ని తొలగించడం న్యాయం కాదని పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు.. సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యను సమగ్రంగా పరిశీలిస్తామని చెప్పారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బాచుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి

మను చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలికులు మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని

జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చెసుకోవాలని, అలాగే పోలింగ్ బూతు లోపల, బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు. పూర్తి స్థాయి లో శిక్షణ తీసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్లు జనరల్ అబ్జర్వర్ల ఆధ్వర్యంలో పని చేయాల్సి ఉంటుందని, ప్రతి పోలింగ్ బూతు కి ఒక మైక్రో అబ్జర్వర్ నియమించడం జరుగుతుందని, విధులు నిర్వహించే సమయంలో తప్పకుండ గుర్తింపు కార్డు ధరించి ఉండాలని సూచించారు. పోలింగ్ ముందు రోజే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్



కేంద్రాలకు చేరుకొని మాక్ పోలింగ్ విధానాన్ని, ఓటర్లు ఓటింగ్ చేసే విధానం, అదేవిధంగా పోలింగ్ ఎజెంట్ల నియామకాన్ని క్షుణ్ణంగా పరిశీలన చెయాలని సూచించారు. ముఖ్యంగా పోలింగ్ అధికారుల పని విధానాన్ని పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక్కసారి ఓటింగ్ శాతంని తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవాంఛిత సంఘటనలు జరిగే పరిస్థితులను గమనిస్తూ, ఏవైనా ఉంటే పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. పోలింగ్ అధికారి పోలింగ్ బూతు లో జరిగే అంశాలను పిఓ డైరీ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ఏ సమయానికి ప్రారంభం, ఏ సమయానికి ముగుస్తుందో నమోదు చేయాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. పోలింగ్ బూతులో వెళ్తున్న వారికి ఓటర్ గుర్తింపు కార్డు, ఇతర సమానమైన గుర్తింపు కార్డులు ఉన్నాయా లేదా గమనించాలని అన్నారు. ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించారా లేదా చూడాలని అన్నారు. ఒకవేళ సమయం ముగిస్తే ఎంతమంది క్యూలో నిలబడి ఉన్నారో వారికి స్లిప్ లు ఇచ్చారా లేదా అని గమనించాలని సూచించారు. పోలింగ్ ముగిశాక ఫారం లు సరిగా నింపారా లేదా అనే అంశాన్ని రిపోర్ట్ లో నమోదు చేయాలని సూచించారు.

తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు

# విద్యారంగానికి సర్కారు పెద్దపీట

### నిధుల కేటాయింపులో లోటు లేదు
### కూకట్పల్లి కాలేజీ సమస్యలు పరిష్కరిస్తాం
### టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ హామీ

కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగాల్లో నిధుల కేటాయింపుకు ఎలాంటి ఢోకా లేదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్థానిక నేతలతో కలిసి కూకట్పల్లిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటయ్యను కలిసి కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం కళాశాలలో 3400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అయితే వీరికి సరిపడా తరగతి గదులు లేవని ప్రిన్సిపాల్ వివరించారు. 20 ఏళ్ల క్రితం నిర్మించిన పాత భవనాలే తప్ప, కొత్తగా భవనాలు లేకపోవడంతో విద్యార్థులను కూర్చోబెట్టడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బండి రమేష్.. విషయాన్ని ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి,



తాము వేణు, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, కృష్ణరాజు, మైకేల్, వినోద్, రంగమోహన్, ఫణి కుమార్, అరవింద్, గోపాల్ చౌదరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇచ్చి టికెట్ కొనుక్కొనే మల్లారెడ్డి... కాంగ్రెస్‌పై విమర్శల

**మాజీ ఎమ్మెల్యే, సుధీర్ రెడ్డి విమర్శ**



మేడ్చల్, జనవరి 3 ( మనం జిల్లా ప్రతినిధి): డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకునే ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పై ఆరోపణలు చేయడమా అంటూ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే మల్లారెడ్డి కి లేదని ఘాటుగా విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిజినెస్ కోసమే మల్లారెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని ఘాటుగా విమర్శించారు. పైపులైన్ల సమస్య వల్ల రాష్ట్రంలో నీటి సమస్య ఉందని, దీనిని పట్టుకొని పదేపదే గ్రామాలలో

మంచినీటి సమస్య ఉందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం మల్లారెడ్డి కి పరిపాటిగా మారిందని విమర్శించారు. మేడ్చల్ లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించడంలో విఫలమైన ఎమ్మెల్యే మల్లారెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారామ్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి మున్సిపాలిటీల చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోసుకుంటామని తెలిపారు. ఎల్లంపేట్ మున్సిపల్ లో 24 వార్డులకు 18 వార్డులు కాంగ్రెస్ గెలువబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, అందరం కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫారమ్ ఇచ్చిన అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ కి సహకరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఎవరైనా పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేసినట్లు తెలిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు దోపిడికి గురయ్యారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నాసనం చేసిందన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిలోకి తీసుకువచ్చే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి, మాజీ కౌన్సిలర్ కొడ మహేష్, నాయకులు శివ శంకర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# హడల్ పుట్టిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అనూష రెడ్డి

**గ్రామాలలో విస్తృతంగా పర్యటన**
**వాహనాల తనిఖీలు**
**శభాష్ అనిపించుకుంటున్న అనుషా రెడ్డి**

మేడ్చల్, ఫిబ్రవరి 3 ( మనం జిల్లా ప్రతినిధి): ఆమె మేడ్చల్ డిప్యూటీ తహసిల్దార్ అనూష రెడ్డి . అయితే ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల కోసం ఫ్లయింగ్ స్క్వాడ్ గా నియమించారు. అనూష రెడ్డి ఫ్లయింగ్ స్కార్డుగా నియామకమైన రోజు నుండి హడల్ పుట్టిస్తుంది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు విధులను నిర్వహిస్తూ దడ పుట్టిస్తుంది. వాహనాలను తనిఖీలు చేస్తూ, ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలను పర్యటిస్తుంది. మద్యం సరఫరా, డబ్బులు పంపకాలు వంటి సమాచారం అందగానే నిమిషంలో అక్కడికి చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేస్తూ హడల్ పుట్టిస్తుంది. శభాష్ ఫ్లయింగ్ స్కాడ్ అనూష రెడ్డి అని అభ్యర్థులు అంటున్నారు ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ మనం దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్ద ఎత్తున డబ్బులు గాని మద్యం కానీ సరఫరా చేయవద్దని, ఒకవేళ చేస్తూ పట్టుబడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే మా బాధ్యత అని, ఎవరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని సూచించారు. మద్యం, డబ్బులు సరఫరా చేస్తున్నట్లు ఏమాత్రం అనుమానం వచ్చినా క్షణంలో అక్కడ ఉంటానని ఫ్లయింగ్ స్క్వాడ్ అనుష రెడ్డి తెలిపారు.

# పిఓ, ఎంపీఓల రాండమజేషన్ ద్వారా ఎంపిక



మేడ్చల్, ఫిబ్రవరి 3 ( మనం జిల్లా ప్రతినిధి ):: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్బంగా ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను పిఒ, ఎపిఓలను రాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేశారు.మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల సమక్షంలో మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన 68 వార్డులకు గాను 136 పోలింగ్ బూతులలో 818 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లను ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించడానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓ సుజాత పాల్గొన్నారు.



# సికింద్రాబాద్‌ను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపాం

**పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్,03ఫిబ్రవరి (మనం న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుతున్నామని, అయితే ప్రభుత్వం తన ఎన్నికల హామీలు నెరవేర్చక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ మంగళవారం ప్రారంభించారు. అశోక్ నగర్, లలిత నగర్, శకుంతల స్కూల్, ఈశ్వరి బాయి నగర్, అంబర్ నగర్ ప్రాంతాల్లో రూ.94.20 లక్షల ఖర్చుతో సి.సి. రోడ్డు నిర్మాణం పనులు, బౌద్ధనగర్ కనకదుర్గ టెంపుల్ వద్ద రూ.55 లక్షల ఖర్చుతో నాలా బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పలు సందర్భాల్లో ప్రజల ఇబ్బందులు నివారించడంలో తాము ముందు ఉంటామని అన్నారు. బౌద్ధ నగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎం.ఎల్.ఏ. సహకారంతో బౌద్ధనగర్ లో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సువర్ణ లత, మాధవి, వేణు, ప్రియాంక, కార్పొరేటర్ సామల హేమ, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్ గుట్టురట్టు.. అర్హతలు లేకున్నా వైద్యం

**మూడేళ్లుగా నకిలీ వైద్యం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న వైనం**



సికింద్రాబాద్, 03 ఫిబ్రవరి (మనం న్యూస్) నకిలీ వైద్యులు ఏకంగా క్లినిక్లు పెట్టేసి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నాచారం పోలీసు స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ భవాని నగర్ ప్రాంతంలో అర్హత లేని వ్యక్తి వైద్యుడిగా వ్యవహరిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.

అక్షయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో ఎలాంటి వైద్య అర్హతలు లేకుండా క్లినిక్ ను నిర్వహిస్తూ చికిత్సలు అందిస్తున్న సూర్య వెంకటకృష్ణ (39) అనే వ్యక్తిని నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. నాచారం సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల మూడవ తేదీన 12 గంటల సమయంలో ఓ నకిలీ వైద్యుడు మల్లాపూర్ భవాని నగర్ లో ‘అక్షయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‘ పేరుతో ఎటువంటి వైద్య అర్హతలు లేకుండా క్లినిక్ ను నిర్వహిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందుకున్నారు. సమాచారం మేరకు నాచారం పోలీసులు డెకాయ్ ఆపరేషన్ చేపట్టి స్టేషన్ కానిస్టేబుల్ ఆదిత్య మఫ్టీ లో క్లినిక్ కి వెళ్లి రోగిగా డాక్టర్ ను సంప్రదించారు. అవసరమైన అర్హతలు లేకున్నా మందులు, ఇంజెక్షన్లు ఇచ్చినట్టు పోలీసులు గుర్తించారు. దాడుల సమయంలో ప్రిస్క్రిప్షన్ బుక్స్, స్టెతస్కోప్, బీపీ చెక్ మెషిన్, సిరింజీలు, వివిధ రకాల టాబ్లెట్లు, యాంటీబయోటిక్ ఇంజెక్షన్లు, తదితర వైద్య సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సదరు వ్యక్తి ఎటువంటి వైద్య అర్హతలు లేకుండా గత మూడేళ్లుగా సరైన వైద్య అర్హతలు లేకుండా క్లినిక్ ను నిర్వహిస్తూ ప్రజలను మోసం చేసినట్లు అంగీకరించాడు. నిందితుడు గుంటూరు జిల్లా ఎస్ఐఎం కాలేజీలో బిఎస్సి నర్సింగ్ చదువును ఆర్థిక ఇబ్బందుల కారణంగా మధ్యలోనే ఆపేసినట్టు గుర్తించారు. మాచర్లలో ఒక రిటైర్డ్ డాక్టర్ వద్ద కాంపౌండర్ గా పని చేస్తూ వైద్య పరిజ్ఞానం సంపాదించినట్టు, అనంతరం 2022 సంవత్సరంలో హైదరాబాద్ వచ్చి మల్లాపూర్ లో క్లినిక్ ని ప్రారంభించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిపై కేసు నమోదు చేసి నాచారం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం: మెడికవర్ హాస్పిటల్స్

**'యునైటెడ్ బై యూనిక్' అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం**



సికింద్రాబాద్, 03ఫిబ్రవరి (మనం న్యూస్) క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, సికింద్రాబాద్లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో 'యునైటెడ్ బై యూనిక్' అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నుంచి కోలుకున్న వారు (సర్వైవర్లు) ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రారంభ దశలో గుర్తింపు, సకాలంలో చికిత్స ఎంత ముఖ్యమో తమ అనుభవాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. నివేద్ రావు బల్మూరి మాట్లాడుతూ భారతదేశంలో క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతున్నదని తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. గణాంకాల ప్రకారం, ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అయితే క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే 50 శాతం కంటే ఎక్కువ కేసులు నివారించగలిగేవి లేదా పూర్తిగా నయం చేయగలిగేవని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రారంభ దశలో గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 70 నుంచి 90 శాతం వరకు జీవన అవకాశాలు ఉంటాయని, అవగాహన లోపం కారణంగా చాలామంది రోగులు చివరి దశలోనే ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని



తెలిపారు. డా. గౌతమ్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, మాట్లాడుతూ, క్యాన్సు భయం మరియు అపోహల కారణంగా చికిత్స ఆలస్యం అవుతోంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి ఆధునిక చికిత్సల ద్వారా ప్రారంభ దశలో మంచి ఫలితాలు సాధ్యమవుతాయి అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న క్యాన్సర్ సర్వైవర్లు తమ పోరాట అనుభవాలను పంచుకుంటూ, సకాలంలో వైద్యులను సంప్రదించడం, క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవడం వల్లే తాము ఆరోగ్యంగా కోలుకున్నామని తెలిపారు. వారు కొత్తగా క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగులకు అవగాహన కల్పించే ₹'ఫస్ట్ రెస్పాండర్స్'₹గా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా, ఈ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నుంచి కోలుకున్న సర్వైవర్లకు మరియు వారి కుటుంబ సభ్యులకు మెడికవర్ హాస్పిటల్స్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు రోగులు పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలి

**స్థానిక సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్**

(తలకొండపల్లి ఫిబ్రవరి03/మనొ న్యూస్) : శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ కోరారు మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుపల్ పల్లి గ్రామంలో కల్వకుర్తికి వెళ్లే ఆంజనేయస్వామి దేవాలయం తూర్పు వైపు గుడి కూలిపోవడం జరిగింది ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ శ్రీ జినుకుంట్ల చంద్రశేఖర్ కు తెలియజేయగానే వారు నా వంతు సహకారం అంటూ దేవాలయం చుట్టూ డోజర్ సహాయంతో క్లీన్ చేయించడం అదేవిధంగా ఒక ఎల్ఈడి లైటు.రెండు రూపేయలైట్లు.వాటికి సంబంధించిన వైరో మెటీరియల్ ఇప్పియడం . దేవాలయానికి నా వంతు సహకారం తప్పకుండా ఉంటుంది కావున గ్రామ ప్రజలందరూ కూడా పరోక్షంగా ప్రత్యక్షంగా వస్తురుపే ధనురుపే అందరూ. దేవాలయ నిర్మాణంలో భాగ్యస్వామ్యులు కావాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చెన్నకేశవ యూత్ ప్రెసిడెంట్ జిన్నుకుంట్లభాస్కర్,కోల రామస్వామి,శివాజీ రాజా,జోలం వెంకటయ్య,కళ్యాణ్కర్ అరుణ్ కుమార్,బంగారుగడ్డ నాగరాజ్ మహేష్. దేవేందర్. తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ పేరుతో మోసం యువకుడు అరెస్ట్

ఘట్కేసర్ మనం న్యూస్ ఫిబ్రవరి 03: ప్రేమ పేరుతో ప్రేమిస్తున్నాని యువతిని శారీరకంగా కలిసి పెళ్ళికి నిరాకరించిన ఓ యువకున్ని ఘట్ కేసర్ పోలీసులు అరెస్టు చేసి మంగళ వారం రాత్రి రిమాండ్ కు తరలించారు. ఘట్కేసర్ సిఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న శివశంకర్ సింగ్(19) తన సమీపం బంధువు కూతురు(19)ను గత కొద్దిరోజులుగా ప్రేమిస్తున్నాని, పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. దీంతో వారు పలుమార్లు శారీరకంగా కలిశారు.




చివరికి శివశంకర్ సింగ్ పెళ్ళికి నిరాకరించడంతో యువతి తల్లిదండ్రులు ఘట్కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితులు ఫిర్యాదు మేరకు నిందితునిపై బీఎన్ఎస్ 69బీ చట్టంకింద అరెస్టు చేసి మంగళవారం రాత్రి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలస్వామి తెలిపారు..

## పూరీ వేదికగా బీఎంఎస్ మహాసభలు

**కార్మిక సమస్యలే ప్రధాన అజెండా**
**6 నుంచి 8 వరకు నిర్వహణ**
**తెలంగాణ నుంచి 100 మంది ప్రతినిధుల హాజరు**




కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడమే లక్ష్యంగా అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మహాసభలు నిర్వహిస్తున్నట్లు పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ నేషనల్ కాన్ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ రావుల వెంగళరావు తెలిపారు. ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు ఒడిశాలోని పూరీ క్షేత్రంలో ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బీఎంఎస్ చేపట్టబోయే ఉద్యమాలు, విధానపరమైన నిర్ణయాలపై ఈ వేదికగా విస్తృత స్థాయిలో చర్చ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ఒడిశా ముఖ్యమంత్రి ప్రారంభించనుండగా, ముగింపు సమావేశానికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతారని వెంగళరావు వెల్లడించారు. దేశంలోని నలుమూలల నుంచి హెచ్ఏఎల్, బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్, ఆలిమ్కో, నాల్కో, ఎన్బీసీసీ, ఓఎన్జీసీ, బెల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ వంటి ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ప్రతినిధులు ఈ సభల్లో పాల్గొనబోతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు వంద మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యేందుకు బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీఎంఎస్ సెక్రెటరీ జె.శ్రీధర్, హెచ్ఏఎల్కేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు సుబ్బయ్య, ఉమా శంకర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి శరత్ చంద్ర, పీఎఫ్ ట్రస్టీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా హన్మంత్ రెడ్డి**
**బాచుపల్లిలో భక్తిశ్రద్ధలతో పూజలు**


కుత్బుల్లాపూర్, మనం న్యూస్: నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆకాంక్షించారు. బాచుపల్లి కాలనీలోని శ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి 19వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హన్మంత్ రెడ్డి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రజలు పాడిపంటలతో, సిరిసంపదలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సిద్ధనోల సంజీవ్ రెడ్డి, వన్నీరు గణేష్, మైసిగారి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు మరణ శాసనాలు

**కార్పొరేట్ల కోసమే మోదీ సర్కారు నిర్ణయాలు**
**12న సమ్మెను విజయవంతం చేయాలి**
**బాచుపల్లి సీఐటీయూ సదస్సులో నేతల పిలుపు**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: కార్మికుల పాలిట మరణ శాసనంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, చట్టాలు లేని దేశంగా మార్చేందుకు కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు. ప్రగతి నగర్లోని సుందరయ్య భవన్లో సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకులు వెంకట్రామయ్య, మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో యజమానులకు కొమ్ముకాసే లేబర్ కోడ్లను తెచ్చారని మండిపడ్డారు. 2025 నవంబర్ 21న ఈ కోడ్ల అమలుకు నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా కార్పొరేట్ల లాభాలకు కేంద్రం ద్వారాలు తెరిచిందన్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ వీబీజీ-రామ్జీ చట్టం, విద్యుత్ సవరణ చట్టం-2025, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడుల వంటి నిర్ణయాలు దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ విధానాల వల్ల 40 కోట్ల మంది కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. కార్మికులు, ఉద్యోగులు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగభూషణ్, ఎల్లమ్మ, నరసింహ, పి.స్వామి, మదిలేటి, చెన్నయ్య, లింగమ్మ, నాగలక్ష్మి, నాగ శేషు, భాస్కర్, మనీ తదితరులు పాల్గొన్నారు.





## మల్లన్న సేవలో ఎమ్మెల్యే వివేకానంద్

**బౌరంపేటలో ఘనంగా జాతర**
**సంస్కృతికి ప్రతీకలు మన పండుగలు**
**ప్రత్యేక పూజలు చేసిన విప్**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: సంప్రదాయ జాతరలు మన సంస్కృతి, ఆచారాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. దుండిగల్ మున్సిపల్ సర్కిల్ బౌరంపేటలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన జాతర ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.జాతరను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సర్వారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళి యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల యాదయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాచారం సురేష్ యాదవ్, చింత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోన్ కొట్టేసి.. రూ.8 లక్షలు కాజేసి

**ఫోన్పే ద్వారా నిందితుడి చేతివాటం**
**రూ.6.73 లక్షలు రికవరీ.. అరెస్ట్**
**సూరారం పోలీసుల అదుపులో ఆదినారాయణ**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: ఆసుపత్రిలో రోగి సహాయకుడి వద్ద మొబైల్ ఫోన్ దొంగిలించి, అందులోని 'ఫోన్ పే' ద్వారా ఏకంగా రూ.8 లక్షలు కాజేసిన ఘరానా దొంగను సూరారం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.6.73 లక్షల నగదు, మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జనవరి 7న తెల్లవారుజామున నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రిలో దరోజు ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి మొబైల్ చోరీకి గురైంది. అనంతరం ఆ ఫోన్లోని డిజిటల్ పేమెంట్ యాప్ (ఫోన్ పే) ద్వారా నిందితుడు రూ.8 లక్షలు తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు జనవరి 23న కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. క్రైం టీం పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలించి నిందితుడిని గుర్తించారు. మెదక్ జిల్లా కవిడిపల్లి గ్రామానికి చెందిన బూరడ ఆదినారాయణ (34) ఈ చోరీకి పాల్పడినట్లు తేలింది. వృత్తి రీత్యా సెంట్రింగ్ పనులు చేసే ఆదినారాయణను మంగళవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అతడి వద్ద నుంచి రూ.6.73 లక్షల నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన సొత్తు విలువ మొత్తం రూ.7 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

## చెత్త తరలింపులో కోట్లు గోల్మాల్

**కమిషన్ల కోసమే కాంట్రాక్టర్లకు చెల్లింపులు**
**డంపింగ్ యార్డ్ తొలగించాలని ఆకుల సతీష్ డిమాండ్**
**ఫిబ్రవరి 28లోగా పరిష్కరించకుంటే భారీ ధర్నా**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: నిజాంపేట్ సర్కిల్ పరిధిలో చెత్త తరలింపు వ్యవహారంలో భారీ అవినీతి జరుగుతోందని, కమిషన్ల కోసమే అధికారులు కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు. స్థానిక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానికులతో కలిసి ఆయన డంపింగ్ యార్డ్ వద్ద నిరసన చేపట్టారు. చెత్త తరలింపులో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. 2020లో సర్వే నంబర్ 186లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మధ్య ఓపెన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారని, ఇక్కడి నుంచి జవహర్నగర్కు చెత్తను తరలించే పేరుతో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. రూ.5 కోట్లతో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకునే వీలున్నా, ఏటా రూ.5 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని, గత ఏడేళ్లలో సుమారు రూ.15 నుంచి 25 కోట్లు దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. చెత్త తరలింపు అక్రమాలపై 2025లో విజిలెన్స్ కేసు నమోదైనప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా రూ.3.5 కోట్ల చెల్లింపులు జరిపారని ధ్వజమెత్తారు.డంపింగ్ యార్డ్ దుర్వాసన, కలుషిత నీరు, దోమలు, కుక్కల బెడదతో స్థానికులు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగద్గిరిగుట్ట తరహాలో కంప్రెస్డ్ వెహికల్స్ ద్వారా చెత్తను తరలించాలని సూచించారు. ఫిబ్రవరి 28లోగా ఈ సమస్యను పరిష్కరించకపోతే మార్చిలో అన్ని కాలనీల ప్రజలను సమీకరించి డంపింగ్ యార్డ్ వద్ద భారీ ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పాండు, మోహన్, నందు కుమార్, రజిత, రోసమ్మ, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

**ఎల్లమ్మబండలో 100 అడుగుల రోడ్డు పనులు**
**ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం**
**కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆదేశాలు**



కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: ఉషముళ్ళపూడి కమాన్ నుంచి ఎల్లమ్మబండ మీదుగా గాజులరామరం వరకు చేపట్టిన 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ రద్దీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విస్తరణ పనులు పూర్తయితే ఈ సమస్యకు చెక్ పడుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని సూచించారు. డివైడర్ల మధ్య సుందరీకరణ పనులు చేపట్టడంతో పాటు మౌలిక వసతుల కల్పనలో అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేసి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ యుగంధర్ రెడ్డి, యూబీడీ నాగరాణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, నాయకులు సమ్మారెడ్డి, గోపాల్, పోశెట్టిగౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ భూముల పరిరక్షణ కొరకు ఎంతవరకైనా వెళ్తాం: ఏబీవీపీ

**ఓయూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో ఎకరాల ఓయూ భూమి కబ్జాకు గురైంది**
**కబ్జాలను అడ్డుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం**





సికింద్రాబాద్, 03ఫిబ్రవరి (మనం న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల అండదండలతో వర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులు కబ్జాకు ప్రయత్నిస్తే ఆ భూముల పరిరక్షణ కోసం ఎంతవరకైనా ఉద్యమిస్తామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. హబ్సిగూడలో స్ట్రీట్ నెంబర్ 1 లోని కబరస్థాన్ పక్కన ఉన్న యూనివర్సిటీ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు చదును చేసి కబ్జాకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని కబ్జాను అడ్డుకున్నారు. అనంతరం కబ్జాకు గురైన భూమి వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన వ్యక్తం చేసిన ఏబీవీపీ నాయకులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అడ్డుకొని స్టేషన్ కు తరలించారు. ఓయూ అధికారులతో మాట్లాడి కబ్జాకు గురవుతున్న భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు గెల్లుశేఖర్, కార్యదర్శి మోక్షిత్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీకీ సంబంధించిన హబ్సిగూడలోని భూమినీ యూనివర్సిటీ అధికారులు బయటి వ్యక్తులు అయిన ముస్లిం కబరస్థాన్ కు కట్టబెట్టడాన్ని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ముస్లిం కబరస్థాన్ కు చెందిన వ్యక్తులు ఓయూ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించిన ఓయూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడవలసిన అధికారులే ఇతరులకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఇప్పటికే గత కొన్నేళ్లుగా వందల ఎకరాల యూనివర్సిటీ భూమి అన్యక్రాంతం అయిందని అన్నారు. ఇప్పుడు ఓయూ అధికారులు ఆ భూమిని ప్రయివేటు వ్యక్తులకు వాడుకోమని ఇస్తే కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత వారు ఈ భూమి తమదే అని కబ్జా చేసే ఆస్కారం ఉందని అన్నారు. ఇలానే చాలా చోట్ల యూనివర్సిటీ భూమి అన్యక్రాంతమైందని గుర్తు చేశారు. కాబట్టి వెంటనే యూనివర్సిటీకి సంబంధించిన ఇంచు భూమిని కూడా బయట వ్యక్తులకు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. ఒకవేళ యూనివర్సిటీ అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఎబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృధ్వితేజ, విద్యానగర్ విభాగ్ కన్వీనర్ హరి ప్రసాద్, హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రెటరీ దినేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ అజయ్, వీరబాబు, విజయ్ సింగ్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధితులకు ఆర్థిక భరోసా

**పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్**
**8 మందికి రూ.3 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**
**కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదల పాలిట వరమని, ఆపద సమయాల్లో ఇది పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన సయ్యద్ సమ, మేరీ, గణేష్ గౌడ్, ఓం ప్రకాష్, వీరభద్ర రావు సహా మొత్తం ఎనిమిది మందికి మంజూరైన సుమారు మూడు లక్షల రూపాయల విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పేదరికం కారణంగా వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా పేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకుంటే, దానికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేయాలని సూచించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుంచి సాయం అందేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

సికింద్రాబాద్,03ఫిబ్రవరి (మనం న్యూస్) వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాంగ్ సైడ్ లో డ్రైవింగ్ చేయడం వలన తమ విలువైన ప్రాణాలను కోల్పోవడమే కాకుండా ఎదుటివారికి కూడా నష్టం చేకూర్చిన వారు అవుతారని ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాములు, సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ఏ. శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ బి. జగన్ రెడ్డి ఆధ్వర్యంలో రాంగ్ సైడ్ డ్రైవిం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ ఎ. రాములు, సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ ఎ.శ్రీనివాస్ ల ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ జరిగింది. చిలకలగూడ మెట్రో పిల్లర్ నంబర్ 1140 వద్ద నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ లో వారు పాల్గొని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధన పట్ల అవగాహన కల్పించారు. డ్రైవ్ సందర్భంగా రాంగ్ సైడ్లో వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ఎ.రాములు నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, ట్రాఫిక్ అంతరాయాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని నియమాలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీధర్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వాలు – పౌర సమాజం కృషితోనే ప్రపంచశాంతి

**పీస్ హెడ్ డాక్టర్ డెంజిల్ ఫెర్నాండెజ్**
**ఓయూ ఆరట్స్ కళాశాలలో ప్రారంభమైన రెండు రోజుల సదస్సు**

సికింద్రాబాద్, 03ఫిబ్రవరి (మనం న్యూస్) ప్రభుత్వాలు, వివిధ సంస్థలు, పౌర సమాజం కలిసి కృషి చేయడం ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్, పీస్ హెడ్ డాక్టర్ డెంజిల్ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆరట్స్ కళాశాలలో ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ తో పాటు సోషియాలజీ డిపార్ట్ మెంట్ సంయుక్తంగా ' పీస్, రికన్సలియేషన్ అండ్ సోషల్ హార్మోని' అనే అంశంపై రెండు రోజుల సదస్సును నిర్వహిస్తున్నారు. మంగళవారం జరిగిన ప్రారంభ సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన డాక్టర్ డెంజిల్ ఫెర్నాన్డేజ్ మాట్లాడుతూ విశ్వాసాలు, సంస్కృతులు మొదలైన అంశాలలో ప్రజల మధ్య అవగాహనతో పాటు కలిసిపోవడం ఎంతో అవసరమని చెప్పారు. వివిధ దేశాల మధ్య భౌగోళిక హద్దుల సమస్యలను పరస్పరం చర్చలతో పరిష్కరించుకున్నప్పుడు శాంతి సాధ్యపడుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి ప్రపంచవ్యాప్తంగా పీస్ క్లబ్ లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్లైమేట్ చేంజ్, మిలిటరైజేషన్ ఆఫ్ స్పేసెస్, ఏ ఐ, సైబర్ వార్ ఫేర్ మొదలైన అంశాలు నూతన సవాళ్లు -ప్రమాదాలుగా నేటి ప్రపంచ సమాజానికి ఉత్పన్నమయ్యాయని వీటినుంచి పరిష్కారం కనుగొని సమాజంలో శాంతిని స్థాపించాల్సిన అవసరం ఎంతో ఉందని డాక్టర్ డెంజిల్ ఫెర్నాన్డేజ్ వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చైల్ రైట్స్ ప్రొటెక్షన్ మెంబర్ మరిపల్లి చందన, ఓయూ సోషియాలజీ హెడ్ ప్రొఫెసర్ పి విష్ణు దేవ్, ఓయూ సోషియాలజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేణి, హెచ్సీయూ ప్రొఫెసర్ బాంగ్యా భూక్య, ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ తలారి సత్యం, ఓయూ సోషియాలజీ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ పరంధాములు, డాక్టర్ సోమేశ్వర్, రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ కత్తెరసాల శ్రీనివాస్, రీసెర్చ్ స్కాలర్స్, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె

**కార్మిక వ్యతిరేక విధానాలపై పోరుబాట**
**రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘాల పిలుపు**
**లేబర్ కోడ్లు, విద్యుత్ చట్ట సవరణ రద్దుకు డిమాండ్**

కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతను హరించి, ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల వెట్టిచాకిరీని రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని శ్రీశ్రీ నగర్ సీఐటీయూ కార్యాలయంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఏఐటీయూసీ కూకట్పల్లి కార్యదర్శి జీ కృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా యాదవ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న విద్యుత్ సవరణ చట్టం-2025ను తీవ్రంగా వ్యతిరేకించారు. డిజిటల్ మీటర్ల పేరుతో విద్యుత్ రంగాన్ని అదానీ వంటి కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇది సామాన్య ప్రజానీకంపై పెనుభారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధుల కేటాయింపులో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం వాటాలు ఇవ్వాలంటూ నిబంధనలు మార్చి, పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు, ప్రజలంతా ఏకమై ఫిబ్రవరి 12 నాటి సమ్మెలో పాల్గొని కేంద్రం మెడలు వంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ కూకట్పల్లి ఇన్చార్జ్ సబ్బిడి భాస్కర్, నాయకులు లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ నాయకులు మనోజ్ చారి, సీఐటీయూ నాయకులు ఏ విజయ, బి రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా సంవత్సరం లోపే
# నిధులు విడుదల చేయాలి



**ప్రధానికి స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం లేఖ**
**నేరుగా ఖాతాల్లో జమపై హర్షం**
**సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులపై ఆవేదన**

కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: షెడ్యూల్ కులాల విద్యార్థుల డిగ్రీ, పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధానాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఈ నిధులను విద్యాసంవత్సరం పూర్తయ్యేలోపే విడుదల చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్లకు ఫోరం నాయకులు పోస్టు ద్వారా బహిరంగ లేఖలు పంపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ మాట్లాడుతూ.. నిధులను నేరుగా ఖాతాల్లో వేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందన్నారు.అయితే ఫీజుల విడుదలలో జాప్యం జరిగితే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్సు పూర్తయినా నిధులు రాక, యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఆపేస్తున్నాయని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. కేంద్రం భరించే 60 శాతం నిధులను సకాలంలో విడుదల చేస్తే విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ, జయరాం, తనూజ్ సాగర్, దుర్గాప్రసాద్, విపుల్, ఆదిత్య, స్టాలిన్, కార్తికేయ చైతన్య, సుజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## రూ.1.25 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు

**బాలాజీనగర్ డివిజన్లో ప్రారంభోత్సవాలు**
**మిగిలిన సమస్యలనూ పరిష్కరిస్తా**
**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ**

కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్లో రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాళ్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం ప్రారంభించారు. ఇందులో రాఘవేంద్ర సొసైటీలో రూ.50 లక్షలతో, సేవాలాల్ నగర్లో రూ.75 లక్షల నిధులతో ఈ భవనాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే సేవాలాల్ నగర్, రాఘవేంద్ర కాలనీల్లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కాలనీవాసులకు అందుబాటులో ఉండేలా నిర్మించిన ఈ కమ్యూనిటీ హాళ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, ఎస్ శంకర్, ఎస్ కృష్ణ, కళ్యాణ్ నాయక్, సంతోష్ కుమార్, యాదయ్య గౌడ్, కైలా శ్రీనివాస్, సత్యనారాయణ నాయక్, భీమావు, హరినాథ్, శారద, అనిత, లలిత, గంగ, భాష తదితరులు పాల్గొన్నారు.




## విద్యా సంవత్సరం లోపే నిధులు విడుదల చేయాలి

**ప్రధానికి స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం లేఖ**
**నేరుగా ఖాతాల్లో జమపై హర్షం**
**సర్టిఫికెట్ల జారీలో ఇబ్బందులపై ఆవేదన**

కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: షెడ్యూల్ కులాల విద్యార్థుల డిగ్రీ, పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధానాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఈ నిధులను విద్యాసంవత్సరం పూర్తయ్యేలోపే విడుదల చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్లకు ఫోరం నాయకులు పోస్టు ద్వారా బహిరంగ లేఖలు పంపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ మాట్లాడుతూ.. నిధులను నేరుగా ఖాతాల్లో వేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందన్నారు.అయితే ఫీజుల విడుదలలో జాప్యం జరిగితే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్సు పూర్తయినా నిధులు రాక, యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఆపేస్తున్నాయని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. కేంద్రం భరించే 60 శాతం నిధులను సకాలంలో విడుదల చేస్తే విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ, జయరాం, తనూజ్ సాగర్, దుర్గాప్రసాద్, విపుల్, ఆదిత్య, స్టాలిన్, కార్తికేయ చైతన్య, సుజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సంత్ రవిదాస్ జయంతి

**మూసాపేట్ లో వేడుకలు**
**హాజరైన ఎమ్మెల్యే కృష్ణారావు**

కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: మూసాపేట్ డివిజన్ మోచి బస్తీలో సంత్ రవిదాస్ మహారాజ్ 649వ జయంతి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబు రావు, నాయకులు జిల్లా గోపాల్, ప్రభాకర్ గౌడ్, గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, జెరాజ్, అరుణ్, కృష్ణ, వినోద్, నరేష్, సంజయ్, సంఘం ప్రతినిధులు కొండిబ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేటలో ఎన్నికల సన్నాహకం

**ప్రచారంలో పాల్గొన్న ఎంపీ ఈటల**
**హాజరైన కార్పొరేటర్ శేషగిరి, గిరివర్ధన్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్: మేడ్చల్ గ్రామ పరిధిలోని ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై స్థానిక నాయకులతో ఆయన చర్చించారు.ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులు

**ఫతేనగర్ డివిజన్లో ప్రారంభం**
**మౌలిక వసతులకే పెద్దపీట: కార్పొరేటర్ సతీష్ గౌడ్**




కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: ఫతేనగర్ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకే తమ ప్రాధాన్యమని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకే నిధులు వెచ్చిస్తున్నామని కార్పొరేటర్ పాండాల సతీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆల్విన్ సొసైటీలో రూ.25 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఏఈ వరుణ్ దేవ్తో కలిసి ప్రారంభించారు.కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సతీష్ గౌడ్ వెల్లడించారు. ఆల్విన్ సొసైటీలో ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా మరిన్ని పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కాలనీ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

**బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై ధ్వజం**
**లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి**
**టీపీసీసీ లేబర్ సెల్ నేత సప్పిడి భాస్కర్**



కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు టీపీసీసీ లేబర్ సెల్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కూకట్పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ (శ్రీశ్రీ నగర్) సీఐటీయూ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం అన్ని కార్మిక సంఘాల (ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఆర్టీయూ, హెచ్ఎంఎస్ తదితర) రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన టీపీసీసీ లేబర్ సెల్ నేత సప్పిడి భాస్కర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 9న బాలానగర్ చౌరస్తాలో జరిగే సదస్సును, 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.పార్లమెంటులో ప్రతిపక్షాలతో గానీ, కార్మిక సంఘాలతో గానీ చర్చించకుండానే బ్రిటిష్ కాలం నాటి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలమైన 4 లేబర్ కోడ్లను రుద్దారని భాస్కర్ మండిపడ్డారు. ఈ కొత్త విధానాల వల్ల ఉద్యోగ భద్రత కరువైందని, 'హైర్ అండ్ ఫైర్' పద్ధతిలో యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్లు పెట్టుకునే హక్కును కాలరాస్తూ, సమ్మె హక్కుపై ఆంక్షలు విధిస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రమజీవుల పొట్టకొట్టే విధానాలను వెనక్కి తీసుకోకపోతే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు కాస నర్సింహా యాదవ్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మీనారాయణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంస్కృతికి ప్రతీక జాతరలు

**వేణుగోపాల స్వామి సేవలో ఎమ్మెల్యే వివేకా**
**కుత్బుల్లాపూర్లో ఘనంగా ఉత్సవాలు**
**భక్తిభావంతోనే ప్రజల్లో ఐక్యత**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేదికలే జాతరలని, ఇవి ప్రజల్లో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. తన స్వగ్రామమైన కుత్బుల్లాపూర్లో కొలువుదీరిన శ్రీ వేణుగోపాల స్వామి జాతర మహోత్సవంలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధితో పాటు పురాతన సంప్రదాయాలను కాపాడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. జాతరలు దైవానుగ్రహం కోసం నిర్వహించే పవిత్ర క్రతువులని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఇంద్రసింగ్ ఠాకూర్, నాయకులు శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, బలవంత రెడ్డి పటేల్, సామల నరసింహ రెడ్డి, పెద్ది మల్లేష్, మురళి గౌడ్, నార్లకంటి నాగేష్, బిక్షపతి గౌడ్, నరహరి, కేఎం ప్రకాష్ గౌడ్, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, డివిజన్ నేతలు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై ఉక్కుపాదం

**ఫుట్పాత్ వ్యాపారాల తొలగింపు**
**అడ్డగుట్టలో పీఏసీ చైర్మన్ గాంధీ పర్యటన**
**ట్రాఫిక్ కష్టాలకు చెక్**



కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: ట్రాఫిక్ రహిత సమాజమే లక్ష్యమని, రహదారులు, ఫుట్పాత్లను ఆక్రమిస్తే సహించేది లేదని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ట్రాఫిక్కు ఆటంకంగా మారిన ఆక్రమణలను దగ్గరుండి తొలగింపజేశారు.అడ్డగుట్ట సొసైటీలో గత కొన్నేళ్లుగా రోడ్లు, ఫుట్పాత్లను ఆక్రమించి అక్రమంగా ఫుడ్ కోర్టులు, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో స్థానికులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన గాంధీ.. నేరుగా రంగంలోకి దిగి అధికారుల సహకారంతో ఆక్రమణలను కూల్చివేయించారు. పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తక్షణమే స్పందించిన గాంధీకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



## రోబోటిక్ గుండె శస్త్రచికిత్సల్లో రికార్డు

**మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఘనత**
**50కి పైగా ఇంట్రా కార్డియాక్ ఆపరేషన్లు పూర్తి**
**దక్షిణ భారతంలోనే ప్రథమ స్థానం**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్: హైదరాబాద్లోని మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యరంగంలో అరుదైన రికార్డు సృష్టించింది. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 'ఎస్ఎస్ఐ మంత్ర' రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ను ఉపయోగించి అత్యంత సంక్లిష్టమైన 50కి పైగా రోబోటిక్ ఇంట్రా-కార్డియాక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసింది. దక్షిణ, పశ్చిమ, తూర్పు భారతదేశంలోనే ఈ ఘనత సాధించిన తొలి ఆసుపత్రిగా నిలిచినట్లు చైర్మన్ డాక్టర్ సి.హెచ్. భద్రారెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ... ఆవిష్కరణలు, క్లినికల్ ఎక్సలెన్స్ ద్వారా రోగులకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలనే తమ లక్ష్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. అధునాతన సాంకేతికతను పటిష్టమైన క్లినికల్ వ్యవస్థలతో అనుసంధానించడం వల్ల రోగులకు అత్యుత్తమ ఫలితాలు అందుతున్నాయని వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతి రెడ్డి తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ హరీష్ బాదామి మాట్లాడుతూ... రోబోటిక్ కార్డియాక్ సర్జరీ ద్వారా మరింత కచ్చితత్వం, నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. కోత తక్కువగా ఉండటం వల్ల రోగులు త్వరగా కోలుకుంటారని వివరించారు. సరైన ప్రణాళిక, కఠినమైన శిక్షణ, సమన్వయంతో కూడిన టీమ్వర్క్ వల్లే ఈ మైలురాయిని చేరుకున్నామని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రాకేశ్ ప్రభు తెలిపారు. ఈ విజయంతో అధునాతన రోబోటిక్ గుండె శస్త్రచికిత్సలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ పూజ

**నల్లగుట్ట ఆలయంలో వైభవంగా ఉత్సవం**
**భక్తులకు అన్నప్రసాద వితరణ**
**హాజరైన పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్: ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారానే సమాజంలో ధర్మం, ఐక్యత వెల్లివిరుస్తాయని దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురుస్వామి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నల్లగుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మంగళవారం ద్వాదశ జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సోమేష్ యాదవ్ను శాలువాతో సత్కరించారు. శివభక్తులకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సోమేష్ యాదవ్ తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, యాదిలాల్, రాజు, చంద్రమోహన్ రెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు మహిళల అరెస్ట్

**1.185 కిలోల సరుకు స్వాధీనం**
**ధూల్పేట్ టు బాలానగర్**
**ఎక్సైజ్ పోలీసుల దాడులు**



కేపీహెచ్బీకాలనీ, మనం న్యూస్: నగరంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. బాలానగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో యథేచ్ఛగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు మహిళలను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1.185 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఎక్సైజ్ సీఐ కె. రమణయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు జె. రఘు, కె. రశ్మిత బృందం విశ్వసనీయ సమాచారంతో శివాలయం రోడ్, సనత్నగర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో దాడులు నిర్వహించింది. ధూల్పేట్ నుంచి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.